# సూర్య

**గురువారం 22 ఫిబ్రవరి 2024 పేజీలు 8**

**శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు**


## గౌతమన్న ఆశయాలకు అనుగుణంగా

# అభివృద్ధి చేస్తాం







**-ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి**

**ఉదయగిరి,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాలలో గౌతమన్న చేయాలనుకున్న ప్రతి అభివృద్ధిని చేసి ఈ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి మృతి చెంది రెండో ఏడాది కావడంతో ఉదయగిరిలోని అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రాంగణంలో గౌతమ్ రెడ్డిని స్మరించుకుంటూ స్మృతి చిహ్నాన్ని నిర్మించే శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేకపాటి గౌతమ్ రెడ్డి తండ్రి మాజీ పార్లమెంటు సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి, వీరి సోదరుడు ఉదయగిరి ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి, గౌతమ్ రెడ్డి సతీమణి శ్రీకీర్తి, ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మేకపాటి విక్రం రెడ్డి మాట్లాడుతూ తమ సోదరుడు దివంగత మంత్రివర్యులు మేకపాటి గౌతమ్ రెడ్డి తాను మంత్రిగా ఉన్న సమయంలో మెట్ట ప్రాంతమైన ఉదయగిరి ఇంజనీరింగ్ కాలేజ్ ను ప్రభుత్వానికి అందజేసి ఇక్కడ అగ్రికల్చర్ యూనివర్సిటీ నేలకొల్పేందుకు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారని అన్నారు. అంతలోనే అకాల మరణం చెందడంతో తమ తండ్రి మేకపాటి రాజమోహన్ రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి యూనివర్సిటీ గురించి తెలపడం ముఖ్యమంత్రి వెంటనే అంగీకరించడంతో ఇక్కడ అగ్రికల్చర్ యూనివర్సిటీ

మిగతా 2లో

# వైకాపాకు వేమిరెడ్డి రాజీనామా





**- వ్యక్తిగత కారణాలవల్ల పార్టీ వీడుతున్నానంటూ విపిఆర్ ప్రకటన**

**- మరి నెక్ష్. ఏంటి..?**

**నెల్లూరు, మేజర్ న్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్టీ వీడుతున్నారన్న ఊహాగానాలకు ఎట్టకేలకు తెరపడింది. బుధవారం ఆయన అధ్యక్ష పదవికి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తమ రాజీనామా పత్రాన్ని పంపారు. ఈ సందర్భంగా ఆయనను కలిసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు వేమిరెడ్డి నివాసానికి చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంత కోలాహలంగా మారింది. నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, పలువురు కార్పొరేటర్లు కూడా ప్రభాకర్ రెడ్డికి సంఘీభావం తెలిపారు. అనంతరం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సోదరులు వేమిరెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు.

**– వేమిరెడ్డిని టిడిపిలోకి ఆహ్వానిస్తున్నాం... సోమిరెడ్డి**

రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సరైన నిర్ణయం తీసుకున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. వేమిరెడ్డిని ఆయన టిడిపిలోకి ఆహ్వానించారు. వైకాపా లో ఇమడలేక ప్రభాకర్ రెడ్డి రాజీనామా చేశారని తెలిపారు.

**– వాట్ నెక్స్ట్ ఏంటి..?**

వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్

మిగతా 2లో

# ఇండిపెండెంట్ బరిలో వంటేరు....

**-కావలి/ఉదయగిరి ఎంపికపై కసరత్తు ..**

**-కావలి వైపే మొగ్గు చూపుతున్న అనుచరులు..**

**-వంటేరు పోటీ చేస్తే అభ్యర్థులలో టెన్షన్ ...**



**కావలి మేజర్ న్యూస్:** దూసుకొస్తున్న తుఫాన్..కావలి తుమ్మల పెంట తీరంలో తీవ్ర తుఫాన్ గా మారి ఉదయగిరి వద్ద తీరం దాటే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది..ఇప్పుడేంటి తుఫాన్ అంటారా అదే వంటేరు వేణుగోపాల్ రెడ్డి రాజకీయంగా సెగలు పుట్టిస్తున్న తీవ్ర తుఫాన్..కావలి మాజీ ఎమ్మెల్యే ప్రస్తుతం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి త్వరలో ఆయన ఇండిపెండెంట్ గా పోటీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆయన అనుచరులు సమావేశం అయ్యేందుకు ముహూర్తం కూడా ఖరారు చేసుకున్నట్లు తెలుస్తోంది. రాబోయే ఎన్నికల్లో ఇండిపెండెంట్ బరిలో పోటీ చేసేందుకు వంటేరు వేణుగోపాల్ రెడ్డి సిద్ధంగా ఉన్నట్లు ఆయన అనుచరులు తెలుపుతున్నారు. త్వరలో జరిగే సమావేశంలో నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది. అయితే

మిగతా 2లో

# గౌతమన్న ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తాం









స్థాపించేందుకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయన్నారు. ఈ ప్రాంతాన్ని మేకపాటి గౌతమ్ రెడ్డి ఎప్పుడు గుర్తుండేలా వారి గుర్తుగా ఇక్కడ వారి విగ్రహంతో పాటు ఒక మెమోరియల్, ఉద్యానవనాన్ని ఏర్పాటు చేసేందుకు దానితోపాటు ఇక్కడ వారు ఎప్పుడూ యోగా ఉండే ఆసక్తితో మెడిటేషన్ యోగ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని విక్రమ్ రెడ్డి తెలిపారు. ఈ కేంద్రంలో ఇక్కడి విద్యార్థులు సిబ్బందితోపాటు ఉదయగిరి వాసులు కూడా వాకింగ్ మరియు యోగాసనాలు చేస్తూ వారి ఆరోగ్య పరమైన చక్కని వాతావరణం కల్పిస్తామని తెలిపారు.

అలాగే గౌతమ్ రెడ్డి ఆశయాలు కనుగుణంగా ఉదయగిరి నియోజకవర్గ మెట్ట ప్రాంతాలకు సాగునీరు మరియు తాగునీరు అవసరాలకు రిజర్వాయర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన అది నిర్మాణ దశలో ఉండడంతో వాటిని కూడా వేగవంతంగా పూర్తి చేస్తానని వారి ఆశయాలు ఘనంగా ఆత్మకురు ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.

# ఇండిపెండెంట్ బరిలో వంటేరు....

పోటీ చేస్తే ఎక్కడ నుంచి చేయాలనేది ఒక సందిగ్ధంలో ఉన్నట్లు తెలుస్తుంది. కావలి ఉదయగిరి నియోజకవర్గాలలో ఆయనకు బలమైన క్యాడర్ ఉంది. అయితే ఇప్పుడు పోటీ చేస్తే కావలిలో చేయాలా, ఉదయగిరిలో చేయాలా అని అనుచరుల్లో ఒక సందిగ్ధం నెలకొని ఉంది .దీనిపై త్వరలోనే ఒక నిర్ణయం తీసుకోబోతున్నట్లు కూడా తెలుస్తుంది. అయితే ఆయన కావలిలో గతంలో ఎమ్మెల్యేగా పనిచేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసారు. అవి ఇప్పటికీ కావలి ప్రాంతంలో ఐకాన్ గా ఉన్నాయి. కళ్ళముందు ప్రజలకు కనపడుతూనే ఉంది. అయితే అలానే ఈ మధ్యకాలంలో ఉదయగిరి నియోజకవర్గంలో కూడా గత పది సంవత్సరాలుగా ఆయన వైఎస్ఆర్ సిపి పార్టీ తరఫున అనేక సేవలు చేసి ఉన్నారు. 2014,2019ఎన్నికల్లో వైఎస్ఆర్ సిపి తరఫున పోటీ చేసిన అభ్యర్థులకు వంటేరు పూర్తి సహాయ సహకారాలు అందించి వారి గెలుపులో కీలక పాత్ర పోషించారు.దీంతో ఆయనకు ఉదయగిరిలో కూడా గట్టి పట్టు ఉంది. పైపెచ్చు ఆయన సొంత గ్రామం జలదంకి మండలం బ్రాహ్మణక్రాక ఉదయగిరి నియోజకవర్గం లోనే ఉంది. ఆయనకు ఈ రెండు నియోజకవర్గాల్లో బలమైన క్యాడర్ ఉంది. కావలి , జలదంకి ,కలిగిరి, కొండాపురం మండలాల్లో ఎమ్మెల్యే గా పని చేసినప్పటి నుంచి పాత పరిచయాలు నేటికి కొనసాగుతున్నాయి.ఆయన పోటీ చేస్తే 30 వేల ఓట్ల పైనే చీలిక తెచ్చే ప్రభావం ఉంది. వంటేరు పోటీ చేస్తే ఆ ప్రభావం ప్రధానపార్టీల పై పడే అవకాశం లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.అయితే ఈ ఎన్నికలు వంటేరుకు కూడా చివర ఎన్నికలుగా ఆయన అభిమానులు భావిస్తున్నారు. అయితే ఈ ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా ఉంటారని ఆయన అభిమానులలు బోలెడన్ని ఆశలు పెట్టుకున్నారు.సర్వేలలో కూడా వంటేరు పేరు ముందు ఉండటం గమనార్హం.అయినా అధిష్టానం నిర్ణయం వేచి చూసే ధోరణిలో ఉండటంతో ఇండిపెండెంట్ గా పోటీ చేయాలని ఆయన అభిమానులు వంటేరును తీవ్ర ఒత్తిడి చేస్తున్నారు. అలానే గత మూడు సంవత్సరాల క్రితం వంటేరుకు కావాలి టిడిపి ఇన్చార్జి ఇస్తామని హైదరాబాద్ లో ఆయన నివాసంలో జిల్లాకు చెందిన టిడిపి ముఖ్య నేతలు సుదీర్ఘ చర్చలు జరిపిన విషయం తెలిసిందే. అయితే వంటేరు ఆ సమయంలో దానికి అంగీకరించలేదు. ఉదయగిరి వైయస్సార్ సిపి తరఫున పోటీ చేయాలనే నిర్ణయంతో దానిని తిరస్కరించినట్లు ఆయన అభిమానులు తెలుపుతున్నారు. ఆ సమయంలో తెలుగుతమ్ముళ్లు ఆయన రాక కోసం ఎదురు చూసిన విషయం తెలిసిందే. దీంతో ఒంటేరుకు రెండు నియోజకవర్గాల్లో బలమైన క్యాడర్ తో పాటు ఆయన అభిమానులు ఉన్నారు.దీంతో ఏది ఏమైనా ఈసారి ఎన్నికల్లో వంటేరు ఇండిపెండెంట్ గా పోటీ చేయాలని ఆయన అభిమానుల తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. అదే జరిగితే అటు కావలిలో కాని ఇటు ఉదయగిరిలో కాని ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో మాత్రం టెన్షన్ వాతావరణం నెలకొనే పరిస్థితి అయితే ఉంది .చూడాలి వంటేరు ఏ నిర్ణయం తీసుకుంటారో ఆయన అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# అల్లూరు మండలం లో టిడిపి పార్టీ నేతలు విస్తృత స్థాయి సమావేశం.

**అల్లూరు మేజర్ న్యూస్:–**కావలి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కావ్య క్రిష్ణారెడ్డి అల్లూరులో ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. భారీగా బాణా సంచా పేలుస్తూ ప్రజలు ఆహ్వానించారు. అభిమానలు పూల వర్షం కురిపించారు. అల్లూరు మండల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొనడానికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర మరియు మాజీ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు తో కలసి కావ్య క్రిష్ణారెడ్డి విచ్చేశారు. మంగళ వాయిద్యాల నడుమ పోలేరమ్మ అమ్మవారిని బీద రవిచంద్ర కావ్య క్రిష్ణారెడ్డి మాలేపాటి సుబ్బానాయుడు దర్శించుకున్నారు. అల్లూరు అల్లుడు కావడంతో అడుగడుగునా జన నీరాజనం పట్టారు మండల ప్రజలు.అల్లూరులోని డిఎస్ ఆర్ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో కావ్య క్రిష్ణారెడ్డి మండలం లోని వివిధ పంచాయతీల నాయకులు ఘనంగా సత్కరించారు.కావలి నియోజకవర్గ పరిశీలకులు బొమ్మి సురేంద్ర కామెంట్స్ జగన్ మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి ఏమిటో అల్లూరులో ఉండే రోడ్లను చూస్తే అర్థమవుతుంది అన్నారు.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కరెంట్ చార్జీలు 9 సార్లు పెంచడం అన్నారు.ఆక్వా రైతులు బాగా ఇబ్బందులు పడ్డారు.టీడిపి నాయకులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేశారని అన్నారు.సమస్యలు తొలగాలంటే 2024 లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రావాలి అన్నారు.టీడీపీ ప్రభుత్వంలో 23,000 వేల ట్రాక్టర్ రైతులకు అందించినట్లు తెలిపారు. రైతులు పండించిన పంటకు ప్రస్తుతం గిట్టుబాటు ధర కూడా లభించడం లేదని అన్నారు.కావలి లో ఎమ్మెల్యే రామిరెడ్డి అరాచకాలు ఎక్కువైనాయని, వీలైనంత త్వరగా ఆయనను సాగనంపి కావ్య క్రిష్ణారెడ్డి నీ ఎమ్మెల్యే గా గెలిపించుకోవాలన్నారు. మాజీ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ తాను ఎప్పటికీ తెలుగుదేశం పార్టీనే అని అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టినా తట్టుకొని నిలబడ్డాననీ మేము పార్టీకి ఎప్పుడూ విధేయులమే అని అన్నారు.చంద్రబాబు మాటే మాకు శాసనం అన్నారు. అత్యధిక మెజారిటీ తో కావ్య క్రిష్ణారెడ్డి నీ ఎమ్మెల్యే గా గెలిపించుకుందాం అన్నారు.చంద్రబాబు గారిని ముఖ్యమంత్రిని చేసుకోవాలిస్థానిక టీడీపీ నాయకుల అనుమతితో కొత్తగా వచ్చే ఇతర పార్టీల వారిని చేర్చుకోవాలి అన్నారు.కావలి నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే మట్టి, గ్రావెల్ ఏమీ మిగల్చకుండా దోచేశారనీ కావలి అభివృద్ధి చెందాలంటే కావ్య క్రిష్ణారెడ్డి ఎమ్మెల్యే గా గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు బొమ్మి సురేంద్ర, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు బీద రవిచంద్ర, కావలి మాజీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాలెపాటి సుబ్బానాయుడు, టిడిపి కావలి నియోజకవర్గ ఇన్చార్జ్ కావ్య కృష్ణారెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# వైకాపాకు వేమిరెడ్డి రాజీనామా

పార్టీకి రాజీనామా చేశారు. అయితే ఆయన ఏ పార్టీలోకి వెళుతుంది అన్న విషయాన్ని ప్రకటించలేదు. కొద్దిరోజులుగా ఆయనకు బిజెపి, టిడిపిలో ఆహ్వానం పంపాయి. అయితే ఏ పార్టీలో చేరాలన్న విషయాన్ని మాత్రం వేమిరెడ్డి గోప్యంగా ఉంచారు. ఇదిలా ఉంటే తెలుగుదేశం పార్టీ నాయకులు మాత్రం ఆయన జిల్లా ఎంపీ అభ్యర్థి అని పేర్కొంటున్నారు. త్వరలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి లాంఛనంగా టిడిపిలో చేరబోతున్నట్లు టిడిపి నాయకులు ప్రచారం చేస్తున్నారు. మొత్తానికి విపిఆర్ రాజీనామాతో జిల్లా రాజకీయాలు వేడెక్కాయి. జిల్లాలో మంచి నేతగా గుర్తింపు పొందిన వేమిరెడ్డి భవిష్యత్తు కార్యాచరణ పై ఆసక్తి నెలకొంది.

## ఏసీబీ వలలో కొండాపురం ఎస్సై ఖాజావలి

## - రూ.25 లంచం తీసుకున్న ఎస్సై

## -అరెస్టు చేసిన ఏసీబీ అధికారులు



**కొండాపురం, మేజర్ న్యూస్::** కొండాపురం ఎస్ఐ షేక్ ఖాజావలిని బుధవారం ఏసీబీ అధికారులు అరెస్టు చేయడం జరిగింది. ఈ అరెస్టుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఎర్రగుంట్ల పల్లి గ్రామానికి చెందిన చిన్న హజరత్తయ్య అనే వ్యక్తి మీద 2023 జూలైలో ఎస్సీ ఎస్టీ కేసు నమోదయింది. అదే ఏడాది ఆగస్టు నెలలో అతని భార్య అతనిపై కొండాపురం పోలీస్ స్టేషన్ లో వేధింపుల కేసు పెట్టడం జరిగింది. ఎస్సీ ఎస్టీ కేసు డిఎస్పీ విచారణలో ఉంది. ఈ రెండు కేసులకు సంబంధించి ఈ నెల 16వ తేదీన హజరత్నయ్య అతని స్నేహితుడు అరిగెల విజయ్ కుమార్ లను ఎస్సై ఖాజావలి పిలిపించి మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ కేసులో అరెస్టు కాకుండా నోటీసులు ఇచ్చే విధంగా చూస్తానని, వేధింపులు కేసును రాజీ చేసి కొట్టివేస్తానని అందుకు రూ.30 వేలు లంచం డిమాండ్ చేయడం జరిగింది. చివరికి రూ. 25 వేలకు ఒప్పందం చేసుకున్నారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని హజరత్నయ్య నెల్లూరులోని ఏసీబీ అధికారులను కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఏసీబీ అధికారులు విచారణ జరిపి ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈరోజు హజరత్నయ్య , అతని స్నేహితుడు విజయ్ కుమార్ డబ్బులు తీసుకుని ఎస్ఐని కలిశారు. ఎస్సై ఖాజావలి ఆ మొత్తాన్ని కొండాపురం లోని శ్రీ సత్యసాయి హెచ్ పీ ఫిల్లింగ్ స్టేషన్లో ఇవ్వాల్సిందిగా తెలిపారు. అలాగే పెట్రోల్ బంక్ వారికి ఫోన్ చేసి హజరత్నయ్య అనే వ్యక్తి డబ్బులు తీసుకుని వస్తారు తీసుకోమని చెప్పారు. ఫిల్లింగ్ స్టేషన్ నందు పనిచేస్తున్న పార్వతి అనే మహిళా ఉద్యోగి ఆ మొత్తాన్ని తీసుకొని వెంటనే ఎస్సై కి ఫోన్ చేసి డబ్బులు ముట్టాయని చెప్పడం జరిగింది. వెంటనే ఏసీబీ అధికారులు ఆ మహిళను అదుపులోకి తీసుకోగా ఆ మొత్తాన్ని ఆమె పెట్రోల్ బంకు యూనిఫామ్ జేబులో పెట్టుకోవడం జరిగింది. వెంటనే అధికారులు కెమికల్ టెస్ట్ చేశారు. నగదుని, ఆమె ధరించి ఉన్న కోటును కూడా ఏసిబి వేధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై చెప్పడం మేరకు ఆమె నగదు తీసుకున్నది కాబట్టి ఎస్సై ని కూడా అదుపులోకి తీసుకున్నారు. పెట్రోల్ బంకు మేనేజర్ బినామీగా 2023 జూలై నుంచి ఎస్సై లక్షల రూపాయలు వసూలు చేసినట్లు తెలుస్తోంది. వీటిపై కూడా విచారణ జరుపుతామని అధికారులు తెలిపారు. ఎస్సైను, పార్వతిని ఏసీబీ కోర్టుకు హాజరు పరుస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు.

## ఆరోగ్యశ్రీ కి సంబంధించిఈకేవైసీ చేసుకోవాలి

**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలోని వై ఎస్ ఆర్ ఆరోగ్య శ్రీ పొందిన ప్రతి ఒక్కరూ ఈకేవైసీ చేసుకోవాలని వాకాడు ఎంపీడీవో తోట గోపీనాథ్ తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం లోని పంచాయతీ కార్యదర్శులతో, ఏఎన్ఎం లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో గోపీనాథ్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కార్డులో పేర్లు ఉన్న వారందరికీ తప్పనిసరిగా ఈకేవైసీ చేయాలన్నారు. కొత్తగా వచ్చిన ఆరోగ్య శ్రీ కార్డులలో ఫోటోలు రాని వారికి ఈ కేవైసీ యాప్ ద్వారా వారి ఫోటోలను ఆరోగ్యశ్రీ లో యాడ్ చేసి ఈ కేవైసీ చేయాలని ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శులు ఏఎన్ఎంలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## దివంగత మేకపాటి గౌతంరెడ్డి వర్ధంతి వేడుకలు..

### వైసిపి సీనియర్ నాయకులు. కే రఘునాథరెడ్డి.



**సంగం. (మేజర్ న్యూస్.)** సంగం బ్యారేజీ వద్ద స్థానిక వైసీపీ నాయకులు దివంగత నేత మేకపాటి గౌతమ్ రెడ్డి రెండో వర్ధంతి వేడుకలను వైసిపి సీనియర్ నాయకులు కే రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ పులగం శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. గౌతమ్ రెడ్డి కి ఘనంగా జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు రఘునాథ రెడ్డి మాట్లాడుతూ గౌతమ్ రెడ్డి మంత్రిగా యువతకు మరెన్నో ఉద్యోగ ఉపాధి అవకాశాలు చేకూర్చే సమయంలో ఆయన హఠాన్మరణంతో మృతి చెందడం చాలా భాధకరం అని తెలిపారు. గౌతమ్ రెడ్డి ఆశయ సాధన కొరకు ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి సారధ్యంలో ముందుకు నడుచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో,సొసైటీ అధ్యక్షులు శివకుమార్ రెడ్డి,శివాలయం చైర్మన్ రవీంద్ర బాబు,వైసీపీ నాయకులు, ఆర్యవైశ్య నాయకులు అనుమల శెట్టి రామారావు, ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్. కె జాంగిర్. ఎం దాసి మహేష్ బాబు,బిసి నాయకులు రావుల ప్రసాద్ గౌడ్, గృహ సారధుల మండల కన్వీనర్ మల్లికార్జున రెడ్డి, పట్టాభి రామిరెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ వేణు,మహేష్,శివ,రామారావు తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ



**దొరవారిసత్రం (సూర్య )మేజర్ న్యూస్:-** మండల పరిధిలోని సింగనాలతూరు గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను బుధవారం స్థానిక ఎంఈఓ లు మునిశేఖర్ -1, కిష్టయ్య-2, లు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ముందుగా పాఠశాలకు చెందిన వివిధ రికార్డులను పరిశీలించారు, విద్యార్థుల యొక్క అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. అంతేకాకుండా మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించి నిర్వాహకురాలతో మాట్లాడి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం అమలు చేసిన మెనూపకారం విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందించాలని అలా అందించిన వారిపై చర్యలు తప్పు అని అన్నారు. 3, 4 తరగతి చదువుతున్న విద్యార్థులను విద్యా విధానం గురించి అడిగి తెల్సుకున్నారు, ప్రతి ఒక్క విద్యార్థి విద్యా విధానంలో చురుగ్గా పాల్గొని ముందుకు సాగిపోయేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సలహాలు సూచనలు అందించారు. వీరితోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఈ.రవీంద్ర, తదితరులు ఉన్నారు

## ఉత్తమ విద్యార్థుల అభినందన సభ



**కోట,మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని వివికేఆర్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయులు సురేంద్రబాబు ఆధ్వర్యంలో 24వ ఉత్తమ విద్యార్థుల అభినందన సభ నిర్వహించారు. విశిష్ట అతిథిగా మండల విద్యాశాఖ అధికారి ధారా మస్తానయ్య పాల్గొని 50 మంది విద్యార్థులకు నగదు, బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాగయ్య ,గిరిధర్ , విజయ భాస్కర్,రిటైర్డ్ హెడ్మాస్టర్ ఎన్.సుబ్రహ్మణ్యం ,ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# బాలుర ఉన్నత పాఠశాల బాలికల

# టాయిలెట్స్ నిర్మాణం కొరకు కాకర్ల సురేష్ భారీ విరాళం.



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం లో బాలికల కొరకు ఆధునిక టాయిలెట్స్ నిర్మాణ%శీ% కొరకు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు బాలబాలికలు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ కాకర్ల సురేష్ ని అభ్యర్థించగా, వెంటనే స్పందించి, ట్రస్ట్ ప్రతినిధుల చేతుల మీదుగా లక్ష రూపాయలను విరాళముగా అందించడం జరిగినది.అనంతరం పాఠశాల తరపున కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ బాల బాలికలు, ఉపాధ్యాయులు,ధన్యవాదములు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు సిహెచ్ మాలకొండయ్య సందిరెడ్డి మహేష్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ట్రస్ట్ ప్రతినిధులు మన్నెం మధు రెడ్డి, మస్తాన్ రెడ్డి రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపాడులో అక్రమంగా ఇసుక రవాణా

### పట్టించుకోని అధికారులు



**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలంలో అక్రమంగా ఇసుక రవాణా జోరుగా సాగుతోంది. అందుకు సంబంధించి ఆ రవాణాను నివారించాల్సిన అధికారులు మౌనం పాటించడంతో వారి ఇష్టారాజ్యమైంది. ఫలితంగా వేలాది రూపాయలు సొమ్ము చేసుకుంటూ వ్యాపారస్తులు ముందుకు సాగుతున్నారు. మర్రిపాడు మండలంలో ఉన్న బొగ్గేరులో ఇసుక సమృద్ధిగా దొరుకుతుంది. ఈ తరుణంలో కృష్ణాపురం బూదవాడ పెగళ్లపాడు చిలకపాడు రాజులపాడు సన్ను వారి పల్లి మర్రిపాడు అల్లంపాడు భీమవరం నందవరం గ్రామాల వద్ద నుంచి ట్రాక్టర్లతో యదేచ్ఛగా ఇసుక రవాణాను సాగిస్తున్నారు. ఒక్క ట్రాక్టర్ ట్రక్కు ఇసుక విలువ వేలాది రూపాయలు మిగులుస్తోంది. ప్రకృతి వనరుగా దొరికే ఈ ఇసుక వ్యాపారస్తులకు వరంగా మారింది. కనీసం ఆయా గ్రామాల సచివాలయాల పరిధిలో పన్నును కూడా కట్టకుండా సాగిస్తుండడంతో ప్రతి ఒక్క రూపాయి మిగిల్చుకోగలుగుతున్నారు. దీంతో బొగ్గేర్లో పలు గుంతలు ఏర్పడటమే కాకుండా ప్రభుత్వ ఆదాయాన్ని కూడా గండి పడుతుందని చెప్పవచ్చు. ఈ రవాణాను నియంత్రించాల్సిన అధికారులు మౌనం దాల్చడంతో వ్యాపారస్తులకు మూడు పూలు ఆరు కాయలుగా మారింది. ఎంత తంతు జరుగుతున్న సమ్మెకు అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకొని ఈ ఇసుక అక్రమ రవాణాను అరికట్టాల్సిందిగా మండల ప్రజలు కోరుతున్నారు.

# ఆ రహదారిలో ప్రయాణం నరకమే..!





### మోకాల్లోతు గుంతలతో ఉదయగిరి రహదారి

### నిత్యం ప్రమాదాలు

### భయాందోళనలో ప్రయాణికులు వాహనచోదకులు

### పట్టించుకోని పాలకులు అధికారులు

**మర్రిపాడు మేజర్ న్యూస్:** ఆ రహదారి గుండా ప్రయాణించాలంటే నరకయాతన అనుభవించాల్సిందే. కారణం మోకా లోతు గుంతలతో దర్శనమిస్తున్నటం. ఫలితంగా నిత్యం ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఆ రహదారి గుండా ప్రయాణించాలంటే అటు ప్రయాణికులు ఇటు వాహన చోదకులు భయభ్రాంతులకు గురవుతున్నారు. నెలల తరబడి నుండి ఈ సమస్య ఉన్నప్పటికీ అధికారులు కానీ పాలకులు కానీ పట్టించుకున్న పాపాలు పోలేదు. అదే మర్రిపాడు మండలంలోని నందవరం కూడలి నుండి నందిపాడు వరకు ఉన్న రహదారి. వివరాల్లోకెళ్తే... ఆత్మకూరు ఉదయగిరి నియోజకవర్గాలను కలిపే ప్రధాన రహదారి అది. ఉదయగిరి నుంచి ఆత్మకూరుకు చేరాలన్న నెల్లూరుకు వెళ్లాలన్న ఆ ప్రాంతాల నుంచి తిరిగి ఉదయగిరి కి చేరుకోవాలంటే ఆ రహదారి గుండా ప్రయాణించాల్సిందే. అటువంటి ప్రధాన రహదారి మోకా లోతు గుంతలతో దర్శనమిస్తోంది. ఫలితంగా ప్రయాణికులు వాహన చోదకులు పడరాని పాట్లు పడుతూ నరకయాతన అనుభవిస్తున్నారు. వాహనాలు ఏ గుంతలో ఏ చక్రం పడి ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయభ్రాంతులకు గురవుతూ ప్రయాణాన్ని సాగిస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు ఆ రహదారిలో పలు ప్రమాదాలు సంభవించి అనేకమంది ప్రయాణికులు గాయాల పాలయ్యారు. ఇక ద్విచక్ర వాహనదారులు పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. కనీసం మార్జిన్లు కూడా సక్రమంగా లేకపోవడంతో సైడ్ కు పోవాలన్న భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇక రాత్రి వేళలో అయితే ఆ అవస్థలు అంతా అంతా కావు. అత్యవసర సమయాల్లో అయితే మరి ఆయా గ్రామాల ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు పాలకులు పట్టించుకొని ఆ రహదారికి ప్యాచులు కానీ రహదారి నిర్మాణాన్ని కానీ నిర్మించాలని ప్రయాణికులు వాహన చోదకులు ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఆత్మకూరులో గౌతంరెడ్డికి ఘననివాళులు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డికి వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బుధవారం ఘననివాళులర్పించారు. గౌతంరెడ్డి 2022 ఫిబ్రవరి21వతేదీ గుండెపోటుకుగురై హఠాన్మరణం పొందిన విషయం విధితమే. బుధవారం ఆయన ద్వితియవర్ధంతి కాగా పట్టణంలోని మున్సిపల్ బస్టాలండు వద్ద వైసిపి నేతలు గౌతంరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయనను స్మరించుకున్నారు. అచిరకాలంలోనే అశేషాప్రజాదరణపొంది రెండుదపాలు ఆత్మకూరు శాసనసభ్యులుగా ఎన్నికై రాష్ట్ర ఐటి,పరిశ్రమలు,వాణిజ్య తదితర శాఖల మంత్రిగా వ్యవహరించి అందరితో మమేకంగా ఉంటూ ఆదర్శనేతగా పేరుగాంచారని, ఆయన చిన్నవయసులోనే మృతిచెందడం అత్యంత బాధాకరమని, ఆయన జ్ఞాపకాలను మరువలేకున్నామని నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆశయసాధనకు తామంతా పునరంకితమవుతున్నామని వారు పేర్కొన్నారు. . ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, ఆత్మకూరు పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు మహబూబ్‌బాషా, పొడమేకలపెంచలయ్యయాదవ్,గంధళ్ళ వేణు, వైసిపి నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, వాసిపల్లి లక్ష్మిరెడ్డి, నలిశెట్టి శ్రీనయ్య, కొండా వెంకటేశ్వర్లు, చిల్లూరు వెంకటేశ్వర్లు, కలామ్,రహీమ్,నారాయణరెడ్డి, వల్లెపు వెంకటేశ్వర్లు,



గుండాల మునిరెడ్డి, బాలఅంకయ్య, అబ్దుల్లా, దీలీప్, ప్రకాష్, ఖాజావలి, సాధిక్, కేతా రవికుమార్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, జమ్రు,బాబు,పలువురు నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాతృభాషాదినోత్సవ వేడుకలు







## -విద్యార్థులకు వివిద పోటీలు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో తెలుగుభారతిసేవాసమితి ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచమాతృభాషాదినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రగతి ఆంగ్లమాధ్యమపాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అతిధులు, తెలుగుభారతిసేవాసమితి ప్రతినిధులు మాతృభాషా ప్రాధాన్య, ప్రాముఖ్య, విశిష్టతల గురించి వివరించారు. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎన్‌ఎయిడెడ్ స్కూల్‌మేనేజ్‌మెంట్ అసోసియేషన్(అపుస్మా) ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిద రకాల పోటీలను నిర్వహించగా అత్యధికంగా విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు. విభాగాలవారీగా ఈపోటీలను నిర్వహించి ప్రతి విబాగంలో ప్రథమ,ద్వితియ,తృతియ స్థాయి విజేతలను ప్రకటించి వారికి అతిథులచేతుల మీదుగా బహుమతీప్రధానం గావించారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ ప్రాముఖ్యతను గురించి వక్తలు విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో తెలుగుభారతిసేవాసమితిఅధ్యక్షుడు సోమవరపు సుబ్బరాయుడు, ప్రధానకార్యదర్శి అన్నపురెడ్డి పెదవెంకటరెడ్డి, సమితి ప్రతినిధులు గోవిందరెడ్డి, జి.రామిరెడ్డి, ఎస్.వి.రమణయ్య, సోమవరపు యానాదిరెడ్డి, కె.వి.శేషారెడ్డి, వెలిశెట్టి నారాయణరావు, ఒమ్మిన సుబ్రహ్మణ్యం, టి.వి.సుబ్బయ్య, ఒ.శ్రీనివాసరాజు, కె.అపర్ణాచక్రవర్తి, కలిశెట్టి రవీంద్రకుమార్, కె.వి.శేషారెడ్డి, డి.రాఘవేంద్రరావు,రామయ్యస్వామి, కొల్లా వెంకటేశ్వర్లు, అపుస్మా ప్రతినిధులు ఎస్.రామ్మోహన్‌రెడ్డి, జి.సురేష్‌బాబు, ఇ.రత్నమ్మ, కె.కోటేశ్వరరెడ్డి, కె.శ్రీనివాసులునాయుడు, ఏ.వెంకటేశ్వర్లురెడ్డి, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులు, విద్యార్థినీవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అధునాతన బస్టాండులో అరాకొరా వసతులు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో అధునాతనంగా బస్టాండు నిర్మించినా ఈనాటికీ అరాకొరా వసతులతోనే కొనసాగుతుండగా ప్రయాణీకులు ఇబ్బందిపడుతున్నారు. ఈ బస్టాండును ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తన సోదరుడు దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి పేరుతో ఉన్న ఎంజిఆర్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో 4.5కోట్ల రూపాయలతో నిర్మించారు. కాగా అట్టహాసంగా దాదాపు ఏడాది క్రితం ఈ బస్టాండును ప్రారంభించారు. అయితే ప్లాట్‌ఫారాలు వెడల్పు లేనందున వర్షం సమయంలో ఝల్లులు తోపలికి పడుతుంటాయని చెబుతుంటారు. కాగా ఒక వైపు మాత్రమే ఫ్లాట్‌ఫారాలు నిర్మించడంతో బస్సులు ఎక్కువగా నిలిచే పరిస్థితి లేదు. ఇరువైపులా అధికంగా దుకాషగదులను నిర్మించారు. ఒకటి ,రెండు మాత్రమే ప్రారంభం కాగా మిగతా పౌకర్యలు ఉండే దుకాణాలు కానీ, టీ,టిఫిన్,భోజన వసతులు లేవు. ప్రయాణీకులు కూర్చునేందుకు కేవలం 32 కుర్జీలు మాత్రమే వేశారు. రెవిన్యూడివిజన్, నియోజకవర్గ, మండల కేంద్రమైన ఆత్మకూరులో నిత్యంత ప్రయాణీకులు అధికంగా ఉంటారు. వారంతా నిలబడి, నేలపై కూర్చొని బస్‌లకోసం వేచి ఉంటూ తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అన్నింటికన్నా తాగునీటి సౌకర్యం కల్పించలేదు. ఇక మరుగుదొడ్ల వసతి అంటూ సమీపంలో



ప్రవేటుగా నిర్మించివి ఉన్నాయి. మరి ఈవసతులు కల్పించాల్సిన బాధ్యత బస్టాండు నిర్మించినవారిదా, ఆర్టీసీ వారిదా, మున్సిపాలిటీ వారిదా అని పలువురు ప్రశ్నిస్తున్నరు. అసలు బస్టాండేలేకుండా రెండేళ్ళు ప్రయాణీకులను దుకాణాలపడిపంచన ఉంచారు. తీరా బస్టాండు నిర్మిస్తే కనీససౌకర్యాలు లేకుండా చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈసమస్యలను గుర్తించి పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని, ఎవరివారు తప్పించుకునే యత్నం చేయరాదని పలువురు ప్రయాణీకులు కోరుతున్నారు.

# ఎస్ఎస్‌సి పరిక్షలు ఎలాంటి రిమార్కులు లేకుండా నిర్వహించాలి -డియివో





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లాలో పదవతరగతి పరిక్షలు ఎలాంటి అక్రమాలు, తప్పిదాలు, రిమార్కులు లేకుండా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి పి.వి.జె.రామారావు సూచించారు. బుధవారం ఆత్మకూరులో నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. డివిజన్ పరిక్షల చీఫ్‌సూపర్నెంట్లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. పరిక్షలు పకడ్బంధీగా నిర్వహించాలని, ఎలాంటి అక్రమాలకు అవకాశం లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. ఈకార్యక్రమంలో కావలి డిప్యుటిడియివో పి.రఘు, జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘ అధ్యక్షుడు సోమవరపు భాస్కర్‌రెడ్డి, జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు కార్యదర్శి, డివిజన్‌లోని మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో పర్యటించిన జిల్లా కలెక్టర్



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో బుధవారం జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ పర్యటించారు. ఎన్నికల దృష్ట్యా నోటిఫికేషన్ విడుదలయ్యాక నామినేషన్ల స్వీకరణ, రిసిప్షన్ కేంద్రాల ఏర్పాటుకు పలు భవనాలను ఆయన పరిశీలించారు. మున్సిపల్ పరిధిలోని ఆంధ్రా ఇంజనీరింగ్ కాలేజిలో, ప్రభుత్వ పలిటెక్నిక్ కాలేజిలో, మున్సిపల్ కార్యాలయంలో భవనాలను కలెక్టర్ పరిశీలించారు. ఏ భవనాలు అనువుగా ఉంటాయనే విషయమై ఆయన స్థానిక అధికారులతో చర్చించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో కె.మధులత, మున్సిపల్ కమీషనర్ షేక్ ఫజులుల్లా, మండల రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ ఫృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలను విస్మరించే చంద్రబాబు మాటలు ప్రజలు ఎవ్వరు నమ్మరు. శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య.



**సూళ్లూరుపేట (మేజర్ న్యూస్):** చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఎన్నడూ నిలబెట్టుకోలేకపోయారని, అలాంటి చంద్రబాబు హామీలను ప్రజలు ఎవరు నమ్మరని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. బుధవారం ఆయన కోటపోలూరు,ఆబాక గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. కోటపోలూరు హరిజనవాడలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన 3 సిమెంట్ రోడ్లు, ఆపాక పంచాయతీలో 40 లక్షల రూపాయలు నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే కోటపోలూరు స్మశాన వాటిక ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలను పరిష్కరించామని తెలిపారు. 2014 ఎన్నికల సమయంలో మోసపూరితమైన వాగ్దానాలను ఇచ్చిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని నిలబెట్టుకోలేదన్నారు. చివరకు ఎన్నికల మేనిఫెస్టో నుహ్కూడా మాయం చేసిన ఘనుడు చంద్రబాబు అన్నారు. ఇంటికొక ఉద్యోగం అని చెప్పాడని,రైతు డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని చంద్రబాబు చెప్పి వాటిని నిలబెట్టుకోలేదన్నారు. 607 హామీలు ఇచ్చిన చంద్రబాబు వాటిలో 6 హామీలు కూడా నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఎన్నికలకు ముందు హామీలు ఇచ్చి మోసం చేసే వ్యక్తి చంద్రబాబు నాయుడు అయితే ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునే నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే సంజీవయ్య తెలిపారు. మీకు మేలు చేకూరితేనే నాకు ఓటు వేయండని అడగగలిగిన ఏకైక సిఎం జగన్ మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డి సి ఎం ఎస్ డైరక్టర్ జెట్టి వేణు యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ చిన్ని సత్యనారాయణ, కౌన్సిలర్ మీజూరు రామకృష్ణారెడ్డి,బద్దిపూడి మోహన్ రెడ్డి,తడ వ్యవసాయ మార్కెట్ మెంబర్ వీరస్వామి,రమేష్ రెడ్డి,మనోజ్,పుల్లా రెడ్డి, దొర రెడ్డి, కోడూరు రాజశేఖర్, హర్ష రెడ్డి,రాజశేఖర్,మన్నేముత్తిరి సర్పంచ్ చిన్న రాజ, ఆబాకు సర్పంచ్ రాయపు రంజిత్, కోటపోలూరు సర్పంచ్ కమతం అరుణ కుమారి,ఎంపీటీసీ సత్యవేటి శ్రీజ,పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు

## రైలు ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి.

**సూళ్లూరుపేట (మేజర్ న్యూస్):** తిరుపతి జిల్లా సూళ్ళూరుపేటలో ప్రమాదవశాత్తు రైలు ఢీకొనడంతో గుర్తు తెలియని మహిళ మృతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపారు సుమారు 40 ఏళ్ల వయస్సు కలిగిన మహిళ బుధవారం ఉదయం 7.25 గంటలకు సూళ్ళూరుపేట షార్ ఫ్లేఓవర్ బ్రిడ్జి కింద రైల్వే ట్రక్ దాటుతుండగా ఢిల్లీ నుంచి చెన్నై వెళ్తున్న ఎక్స్ప్రెస్ రైలు తగిలి మృతి చెందినట్లు చెప్పారు. మృతురాలి శరీరంపై ఎరుపు చీర ఉన్నట్లు తెలిపారు. ఆమె వద్ద ఉన్న ఆనవాళ్లు బట్టి పరిసర ప్రాంతాలకు చెందిన మహిళ అయి ఉంటుందని చెప్పారు. మృతదేహాన్ని సూళ్ళూరుపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉంచామని, వివరాలు తెలిసిన వారు 9573245266 నంబరుకు సంప్రదించాలని కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకోవాలి: డాక్టర్ పాశిం సునీల్ కుమార్.









**ఆశతో కాదు ఆశయంతో పని చేస్తాం.తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించండి:గణపర్తి కిషోర్ నాయుడు.**

**గణపర్తి రాజకీయ వారసుడు యువకిశోరంకు గడపగడపలో సాధార స్వాగతం.జననీరాజనం.**

**చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ**

**ఇంటింటికి తెలుగుదేశం,బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారంటీపై చిట్టమూరులో అట్టహాసంగా ప్రచారం.**

**చిట్టమూరు మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా,క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి అధికారంలోకి వస్తే బాబు పాలన ఎలా ఉంటుందో వివరించి,పేదలకు అండగా నిలవాలని ఆ పార్టీ చిట్టమూరు మండలం అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో గత 22 రోజులుగా నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం, బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని బుధవారం చిట్టమూరులో ఆఖరి రోజు ప్రచారం నిర్వహించి, దిగ్విజయంగా పూర్తి చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ గూడూరు ఇన్చార్జి,మాజీ శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. తెలుగుదేశం భవిష్యత్తు గ్యారెంటీకి అనూహ్య ప్రజాస్పందన వచ్చిందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుంన్నారు. తెలుగుదేశం పార్టీ ఆశయంతో పని చేస్తోందని,అండగా నిలిచి,ఆశీర్వదించాలన్నారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గణపర్తి రాజకీయ వారసుడు యువకిషోరంకు గడపగడపలో నీరాజనాలు పలికి,స్వాగతం పలికారు. కార్యక్రమం ఆద్యంతం నాయకులు, కార్యకర్తల్లో జోష్ నిండగా,యువత రెట్టించిన ఉత్సాహంతో పాల్గొన్నారు. జై చంద్రబాబు, జైజై తెలుగుదేశం నినాదాలతో హోరెత్తించారు. రానున్న ఎన్నికల్లో గూడూరులో విజయాన్ని నమోదు చేసి,చారిత్రాత్మక మెజారిటీని సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుంపర్ల చిన్నారావు, పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ నాయుడు బాబు నాయుడు,తిరుపతి పార్లమెంటరీ రైతు అధికార ప్రతినిధి మారంరెడ్డి జనార్ధన్ రెడ్డి,సర్పంచ్ రాజేష్ రెడ్డి, బిసి,ఎస్సీ సెల్ అధ్యక్షులు గు%శీ%డుబోయిన కస్తూరయ్య, కాపులూరు చెంచురామయ్య,స్థానిక సర్పంచ్ మీదూరు కోటయ్య,సుధాకర్ రెడ్డి,శ్రావణ్,బందిలి అంకయ్య,బత్తల బలరామయ్య,సిహెచ్ మురళీధర్,పామల సురేష్,బందిలి శ్రీనివాసులు,పఠాన్ బషిర్ ఖాన్,గువ్వల సురేష్,నారాయణ,ఉదయ్,గణపతి,కావలి సునీల్,హరి లతోపాటు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వాలంటీర్లు ప్రపంచ దేశాలకు ఆదర్శం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య







**తిరుపతి జిల్లా తడ సూర్య మేజర్ న్యూస్.** తడ మండలానికి చెందిన గ్రామ,వార్డు వాలంటీర్ల సేవలకు సేవా మిత్ర సేవారత్న సేవావజ్ర పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమం తడ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులగా విచ్చేసిన సూళ్లూరుపేట శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య ,తడ మండల ఎంపీపీ కొలివి రఘు రెడ్డి. వాలంటీర్లకు ఘనంగా సన్మానించిన స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య గారు,ఎంపీపీ కొలివి రఘు రెడ్డి రాష్ట్రం గర్వపడేలా వాలంటరీ వ్యవస్థ సంక్షేమ పథకాలకు బ్రాండ్ అంబాసిడర్లు తడ మండల పరిధిలో సంబంధించిన వాలంటీర్లకు ఘన సత్కారం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవయ్య మాట్లాడుతూ సుపరిపాలన అంటే నేరుగా ప్రజలకు సేవ చేయడం అని గుర్తించి అవినీతికి తావులేని వాలంటరీ వ్యవస్థను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రవేశపెట్టారని వెల్లడించారు. కోవిడ్ మహమ్మారి వేలాది మందిని పొట్టన పెట్టుకున్న విపత్కర పరిస్థితుల్లోనూ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ప్రజలకు సేవలు అందించిన జగనన్న సైన్యానికి సెల్యూట్ అని చెప్పారు. వాలంటీర్లను చూసి రాష్ట్రం గర్విస్తుందని అన్నారు. ఈ వ్యవస్థకు ఇతర రాష్ట్రాల్లో సైతం ప్రశంసలు వస్తున్నాయని రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా అమలు చేయడం తథ్యమని స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట తడ మండల పార్టీ అధ్యక్షులు కెలివి ఆర్ముగం, %జీజూ% కన్వీనర్ ఆర్కే సుందరం రెడ్డి, తడ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగరాజు రెడ్డి,వైఎస్సార్సీపీ నాయకులు రవి రెడ్డి, మునస్వామి రెడ్డి,వైస్ ఎంపీపీ కుప్పంపాటి వెంకటేష్, ఎంపీటీసీ మాధురి, సర్పంచులు శశి, మునిరత్నం రెడ్డి, పరమశివారెడ్డి, రమణయ్య, దొర రెడ్డి, రాజ్ కుమార్ తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# వాలంటీర్లను ,పురస్కారాలతో సత్కరించి, ప్రశంసా పత్రాలు అందజేత.



నెల్లూరు మేజర్ న్యూస్: నెల్లూరు నగరంలోని విజయమహల్ గేటు సమీపంలో గల ఎం.సి.ఎస్. కళ్యాణ మండపంలో ,వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నగర నియోజకవర్గ ఇంచార్జి ఎం.డి.ఖలీల్ అహ్మద్ 3, 4, 5, 6, 7, 8, 9, 10 డివిజన్ల వాలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర పురస్కారాలతో సత్కరించి, ప్రశంసా పత్రాలు, షీల్డ్ అందించి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. నిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వం తరపున పరిష్కరించడంలో కీలకపాత్ర పోషిస్తున్న గ్రామ, వార్డు వాలంటీర్లు అందరికీ శుభాభివందనాలు తెలియజేశారు. నిస్వార్థంగా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా సేవలు అందిస్తున్న వాలంటీర్ సోదర, సోదరీమణులను అభినందించారు. మానవసేవే మాధవ సేవగా భావించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాల సాధనలో కీలకభూమిక పోషిస్తున్న వాలంటీర్ సోదర, సోదరీమణులకు భవిష్యత్తులో మంచి మేలు జరుగుతుందని ఆ దిశగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సంక్రాంతి అశ్విని, పోలంరెడ్డి లక్ష్మీ ప్రత్యూష, ఒటిలి రవిచంద్ర, మద్దినేని మస్తానమ్మ, మొగళ్ళపల్లి కామాక్షీదేవి, దామవరపు రాజశేఖర్, కిన్నెర ప్రేమ్ కుమార్, 7వ డివిజన్ ఇంచార్జి కిన్నెర ప్రసాద్, వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు దొంతాల రఘు, వంగాల శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ విజేతలకు అభినందనలు.



నాయుడుపేట (మేజర్ న్యూస్):ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో భాగంగా ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో తిరుపతి జిల్లా నాయుడుపేట మునిసిపాలిటీ లోని బేరిపేట సచివాలయం జట్టు ద్వితీయ స్థానం సాధించి పలువురి అభినందనలు అందుకున్నది. రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించిన బేరిపేట సచివాలయ జట్టు క్రీడాకారులైన సుధీర్ మరియు సాయి లను బుధవారం నాడు తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విజేతలను నాయుడుపేట మున్సిపల్ చైర్మన్ కటకం దీపిక మరియు నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ ఎం జనార్ధన్ రెడ్డి మరియు బేరిపేట సచివాలయ అడ్మిన్ బాలకోటేశ్వరరావు మొదలగు వారు అభినందించారు. ఈ సందర్భంగా నాయుడుపేట మున్సిపల్ చైర్మన్ ఎంతో ప్రతిభ కలిగిన నాయుడుపేట క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రతిష్టలు సాధించాలని అందుకు వారికి అవసరమైన సహకారం అందించేందుకు సామంతరం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు.

# ప్రశ్నించే గళం వింటే జగన్ రెడ్డికి భయం. అందుకే మీడియా పై -ఘోరమైన దాడులు చేయిస్తున్నారు.

**ఎన్ని దాడులు చేయించినా**

**ప్రశ్నించే ప్రజా గొంతుకను ఆపలేరు.**

**-నియంతలకు నిరంకుశత్వ**

**పాలకులకు ప్రజాస్వామ్యంలో చోటు లేదు.**

**-ఇలాంటివారు కాలగర్భంలో కలిసిపోక తప్పదు- షేక్. అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు.**




నెల్లూరు మేజర్ న్యూస్:ఆంధ్ర రాష్ట్రంలో మీడియాపై జరుగుతున్న దాడులను నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఖండించారు. మీడియాపై దాడి చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ప్రశ్నించే గలం వింటే జగన్ రెడ్డికి వణుకని, అందుకే ఆయనకు ప్రజలు ప్రతిపక్ష పార్టీలు మీడియా అంటే భయమని ఆయన భయాన్ని కప్పిపుచ్చుకునేందుకే మీడియాపై దాడులు చేయిస్తున్నారని పేర్కొన్నారు.ఓటమితో పాటు పరాభవం ఖాయమని తెలిసి ఉద్దేశపూర్వకంగానే చొక్కాలు మడత పెట్టండి అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి మీడియా సంస్థలు ప్రతినిధులపై వైసీపీ రౌడీ మురాతో జగన్ రెడ్డి దాడులు చేయిస్తున్నారని అన్నారు.నియంతలకు నిరంకు సత్వ పాలకులకు ప్రజాస్వామ్యంలో చోటు లేదని ఇలాంటివారు కాలగర్భంలో కలిసిపోక తప్పదని అన్నారు.జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పేరుతో చేస్తున్న మోసపు సంక్షేమాన్ని మీడియా సంస్థలు ఎండగట్టడాన్ని ఆయన తట్టుకోలేకపోతున్నారని ఆయన చేస్తున్న అవినీతి అక్రమాలు భూకబ్జాలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తున్నారని దాడులు చేస్తున్నారని అన్నారు.ప్రజా పక్షాన నిలుస్తున్న జర్నలిస్టులు విలేకరులు మీడియా పత్రికలపై ప్రభుత్వం జులుం చెలాయించి పత్రికా స్వేచ్ఛను అణచివేసే ప్రయత్నం చేస్తుందని, ఎన్ని దాడులు చేసిన ప్రశ్నించే ప్రజా గొంతుకను ఆపలేరని అన్నారు.

# క్రీడారంగం వైపు విద్యార్థులు మొగ్గు చూపాలి



గూడూరు రూరల్ . మేజర్ న్యూస్. విద్యార్థులను క్రీడల వైపు వారి తల్లిదండ్రులు ప్రోత్సహించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆదిశంకర పాఠశాల ప్రిన్సిపాల్ రూపదేవి తెలిపారు. గూడూరు మున్సిపాలిటీ పరిధిలోని గోగినేనిపురం గ్రామంలో ఉన్న ఆదిశంకర పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు క్రీడా పోటీలు నిర్వహించారు .గూడూరు మున్సిపాలిటీ పరిధిలోని గోగినేనిపురం గ్రామంలో ఉన్న ఆదిశంకర పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రూప దేవి మాట్లాడుతూ పాఠశాల వార్షికోత్సవ దినోత్సవ సందర్భంగా వారం రోజులపాటు పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని ఈ క్రమంలో వినూత్నంగా విద్యార్థుల తల్లిదండ్రులకు క్రీడా పోటీలు ఏర్పాటు చేశామని తెలిపారు . విద్యార్థుల తల్లిదండ్రులు క్రీడా పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి కలుగుతుందని తెలిపారు.

## మార్చి 14 నుంచి పొగాకు కొనుగోళ్లు

మర్రిపాడు మేజర్ న్యూస్: జిల్లాలోని మర్రిపాడు మండలం డిసిపల్లి పొగాకు వేలం కేంద్రంలో మార్చి 14 నుంచి పొగాకు కొనుగోళ్లు ప్రారంభమవుతాయని వేలం నిర్వహణ అధికారి రాజశేఖర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అందువలన పొగాకు రైతులు వేలం కేంద్రానికి పొగాకు తీసుకొచ్చేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. పొగాకు బేళ్ళలో ఎటువంటి అన్య పదార్థాలు లేకుండా తేమ లేకుండా నాణ్యత కలిగిన పొగాకును తీసుకొస్తే తప్పక గిట్టుబాటు ధర లభిస్తుందని తెలిపారు. కావున ఇప్పటినుంచే గ్రేడింగ్ విషయంలో జాగ్రత్తలు వహించే విధంగా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## తల్లి మాట్లాడే కమ్మనైన తొలి పలుకులే మాతృభాష.

## నాయుడుపేట ఎంపీపీ కే ధనలక్ష్మి.



నాయుడుపేట, (మేజర్ న్యూస్):పొత్తిళ్లలో ఉన్న శిశువుతో తల్లి మాట్లాడే కమ్మనైన తొలి పలుకులే మాతృభాషా అని అలాంటి మాతృభాషను ప్రతి ఒక్కరూ పరిరక్షించుకోవాలని నాయుడుపేట ఎంపీపీ ధనలక్ష్మి తెలిపారు. నాయుడుపేట మండలంలోని పూడేరు ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులుమానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి మాట్లాడుతూ మాతృభాష ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాలంటీర్లను ,పురస్కారాలతో సత్కరించి, ప్రశంసా పత్రాలు అందజేత.



నెల్లూరు మేజర్ న్యూస్:నెల్లూరు నగరంలోని విజయమహల్ గేటు సమీపంలో గల ఎం.సి.ఎస్. కళ్యాణ మండపంలో ,వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నగర నియోజకవర్గ ఇంచార్జి ఎం.డి.ఖలీల్ అహ్మద్ 3, 4, 5, 6, 7, 8, 9, 10 డివిజన్ల వాలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర పురస్కారాలతో సత్కరించి, ప్రశంసా పత్రాలు, షీల్డ్ అందించి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. నిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వం తరపున పరిష్కరించడంలో కీలకపాత్ర పోషిస్తున్న గ్రామ, వార్డు వాలంటీర్లు అందరికీ శుభాభివందనాలు తెలియజేశారు. నిస్వార్థంగా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా సేవలు అందిస్తున్న వాలంటీర్ సోదర, సోదరీమణులను అభినందించారు. మానవసేవే మాధవ సేవగా భావించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాల సాధనలో కీలకభూమిక పోషిస్తున్న వాలంటీర్ సోదర, సోదరీమణులకు భవిష్యత్తులో మంచి మేలు జరుగుతుందని ఆ దిశగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సంక్రాంతి అశ్విని, పోలంరెడ్డి లక్ష్మీ ప్రత్యూష, ఒటిలి రవిచంద్ర, మద్దినేని మస్తానమ్మ, మొగళ్ళపల్లి కామాక్షీదేవి, దామవరపు రాజశేఖర్, కిన్నెర ప్రేమ్ కుమార్, 7వ డివిజన్ ఇంచార్జి కిన్నెర ప్రసాద్, వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు దొంతాల రఘు, వంగాల శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ల సేవ లు వెలకట్టలేనిది.

## ఎమ్మెల్సీ అభ్యర్థి మేరుగా మురళీధర్.

**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్ .** గూడూరు మున్సిపల్ పరిధిలోని గ్రామ,వార్డు వాలంటీర్ల సేవలకు. సేవా మిత్ర. సేవారత్న . సేవావజ్ర పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమం. గూడూరు సి ఆర్ రెడ్డి కళ్యాణ మండపం లో. బుధవారం సాయంత్రం నిర్వహించారు

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మురళీధర్ మాట్లాడుతూ. వైయస్ జగన్మోహన్ రెడ్డి .మానస పుత్రిక ఈ వాలంటరీ వ్యవస్థను ప్రారంభించడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లేందుకు సారదులుగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య ఉంటూ సంక్షేమ పథకాలను అందించే దిశగా ఈ వాలంటరీ వ్యవస్థ దోహదపడుతుందన్నారు. కరోనా కాలంలో వాలంటీర్లు .ఆశా వర్కర్లు తమ ప్రాణాలను సైతం లెక్కచేయక. ఎందరుకు ప్రాణాలను పోసిన ఘనత ఈ వ్యవస్థకు దక్కిందన్నారు. వారి సేవలను ప్రతి ఒక్కరూ హర్షించాలన్నారు. సచివాలయాలలో సిబ్బంది ఎంబీఏ. ఎంసీఏ .ఇంజనీరింగ్. పీజీ తదితర క్వాలిఫికేషన్లతో సచివాలయాలలో ఉద్యోగాలు చేస్తున్నారు అన్నారు. గత ప్రభుత్వాలలో మండల పరిషత్తు వ్యవస్థనుండి .నేడు గ్రామ సచివాలయ వ్యవస్థకు తీసుకురావడం జరిగిందన్నారు. తద్వారా సామాన్య మానవులకు సైతం సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. ఈ సచివాలయ వ్యవస్థలో ఉద్యోగులు చేసే అభ్యర్థులు రిక్రూట్మెంట్ ద్వారా ఉద్యోగాలు పొందడం జరిగిందన్నారు.

వారికి భవిష్యత్తులో మంచి జరుగుతుందన్నారు. పోలీస్ శాఖలో విలీనమైన హెూంగార్డు శాఖను కూడా దేహదారుధ్య పరీక్షలు. రాత ప్రశ్న ఆధారంగానే నేడు రిక్రూట్మెంట్ జరిగే పరిస్థితిని జగన్మోహన్ రెడ్డి తీసుకురావడం జరిగింది అన్నారు.. హిమాలయ వంటి పార్టీ కాంగ్రెస్ పార్టీని ఢీకొని సొంత పార్టీని స్థాపించి ఏకంగా భారతదేశంలోనే 150 మంది ఎమ్మెల్యేలతో అధికారాన్ని



చేపట్టిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కింది అన్నారు. ఆయన ఆలోచన ముందు తరాలకు భవిష్యత్తును నిర్ణయించే విధంగా ఉంటుందన్నారు .కార్పొరేట్ కళాశాలలో దీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలో నాడు నేడు ద్వారా పాఠశాల రూపురేఖలను మార్చడం జరిగిందన్నారు తద్వారా నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా మంచి యూనిఫాం .షూలు కూడా అందించడం జరిగిందన్నారు. నవరత్నాలు కార్యక్రమం ద్వారా అనేక సంక్షేమ పథకాలను రూపొందించి .ప్రతి పేదవాడికి లబ్ధి చేకూరి విధంగా ప్రణాళికలను రూపొందించి పేదవాడు సాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు . సచివాలయాలలో ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు .సేవా మిత్రా .సేవ రత్నం .సేవ వజ్ర ప్రశంస పత్రాలు ద్వారా నగదును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి ఈ సి సభ్యులు గోపాల్ రెడ్డి. .రాష్ట్ర స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ దేవసేనమ్మ. వైఎస్ఆర్సిపి నాయకులు వాయుగుండ్ల నాగరాజు. బొమ్మిడి శ్రీనివాసులు. రాజేష్ కుమార్. నాసిన నాగులు. గిరిబాబు .అల్తాఫ్ తాలూరు శ్రీనివాసులు .బాబు .కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పది డిమాండ్లు నెరవేర్చాలంటూ ఆమరణ నిరాహారదీక్ష.

**ముత్తుకూరు, ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్)** అదాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ వెంటనే నిర్వాసితులకు నెరవేర్చవలసిన 10 డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ సముద్ర తీర ప్రాంత మత్స్యకార సంఘం డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం ముత్తుకూరు మండల కేంద్రం రెవిన్యూ కార్యాలయం సమీపము నందు ఈ సంఘం ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష శిబిరం ఏర్పాటయింది. ఈ కార్యక్రమానికి ఆ సంఘం అధ్యక్షులు బసుంగారి గోవిందు నాయకత్వం వహించారు. ఈ శిబిరం నందు ఆయనతోపాటు నరసయ్య, కసుమూరు, మహేష్, ఏడుకొండలు, వినోద్ ,శ్రీకాంత్ మరి కొంతమంది ఈ దీక్ష చేపట్టారు. దీంతో ఈ ఆమరణ నిరాహార దీక్ష మండల కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సముద్ర తీర ప్రాంత మత్స్యకార సంఘం ప్రెసిడెంట్ గోవిందు మాట్లాడారు. అదాని సంస్థ వచ్చిన తర్వాత హామీలు గాలికి వదిలేసిందని ఆయన విమర్శించారు. కృష్ణపట్నం పోర్ట్ నందు ఇంకా చాలా మందికి ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని ఈ విషయంలో వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన కోరారు. పోర్టులోకి వస్తున్న కార్మికులకు రవాణా సౌకర్యాలు కల్పిస్తూ బాడుగ చెల్లించాలని అధ్యక్షులు పేర్కొన్నారు. ఉద్యోగం తో పాటు కూలి పని నుండి తొలగించిన వారందరికీ పది లక్షల



రూపాయలు నష్ట పరిహారం కింద చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పింఛన్లు, ఫీజులు చెల్లించాలన్నారు. ఫిషింగ్ జెట్టి నిర్మాణం సమయం గడిచినందువల్ల నష్టపోతున్న కుటుంబాలకు 10 లక్షల ఇరవై వేల రూపాయలు చెల్లించాలన్నారు. ఈ డిమాండ్లు ప్రభుత్వం పరిష్కారం చేయకపోతే ఆందోళన ఇలాగే ఉంటుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లకు ఘన సన్మానం



**విడవలూరు,ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్)** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మంగా వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల ముందుకు తీసుకొచ్చారని కోవూరు శాసనసభ్యులు నలపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వెల్లడించారు. వాలంటరీ కు వందనం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో వాలంటీర్లుప్రజలకు వారధిలా ఉంటూ ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ప్రజల వద్దకు చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో చెప్పిన పథకాలకు శ్రీకరం చూడడం రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజల ముందే ఉంటూ అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందు తీసుకుపోతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నిలుస్తాడు ప్రజల ఆశీస్సులు జగన్మోహన్ రెడ్డి ఉన్నాయని తెలియజేశారు. మండలంలో



వాలంటీర్లకు సాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దొడ్డం రెడ్డి నిరంజన్ బాబురెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ పూ%శీ%డ్లఅచ్యుత్ రెడ్డి, కాటంరెడ్డి నవీన్ రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, కొండూరు వెంకట సుబ్బారెడ్డి,తాసిల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీవో శ్రీనివాసరావు,బెల్లంకొండ శ్రీధర్, నెల్లూరు చెంచురత్నం, కరుణాకర్, సర్పంచ్ ప్రవీణ్ కుమార్, ఉప ఎంపీపీ కాయల సౌందర్య, సురేందర్ రెడ్డి, రావిళ్ళ మల్లికార్జున్, వినోద్, మేకల పోలయ్య, వాలంటరీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విలేఖరి పై దాడిని ఖండిస్తున్నాం అంబేద్కర్ యువజన సంఘం .




**అల్లూరు మేజర్ న్యూస్:–**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నీ అనంతపురం జిల్లా రాప్తాడు మండలంలో జరిగినటువంటి ఆంధ్రజ్యోతి విలేఖరి పైన దాడిని ఖండిస్తూ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అల్లూరు పాత బస్టాండ్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టడం అయినది ఈ దాడి పత్రికల స్వేచ్ఛను వాక్ స్వాతంత్రం మీద దెబ్బతీసే విధంగా ఉందని విలేకరిపైన దాడి చేసినటువంటి వారిని వెంటనే గుర్తించి వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయటం జరిగింది. అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు . ఎల్లుసాల్మన్ రాజు ముసల నరేంద్ర పొంగులూరి సుధాకర్ కావూరు బంగారం గాలి వేణుగోపాల్ దానం మాలాద్రి గుమ్మడి రాజబాబు కప్పల నవీన్ కుమార్ కలిసేటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.ఐ.వి,ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం.

## నవజీవన్ సీసీ సంస్థ.



**నాయుడుపేట, (మేజర్ న్యూస్):** ఎ.పి. శాక్స్ సలహాతో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ,నివారణ విభాగం సహకారంతో నవజీవన్ సి.సి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం కళాజాత బృందం వారు హెచ్ఐవి,ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నాయుడుపేట పట్టణంలోని విన్నమాల,లోతువాని గుంట,చంద్రబాబు నాయుడు కాలనీ ప్రాంతాల్లో నాటకాలు,పాటలు,ఆటలు ద్వారా హెచ్.ఐ.వి,ఎయిడ్స్,సుఖ వ్యాధులు సంక్రమణ పై వివరించారు. అసురక్షితమైన లైంగిక క్రియలు,అసురక్షితమైన రక్త మార్పిడి,కలుషితమైన సూదులు, సిరంజిలు,హెచ్ .ఐ.వి సోకిన తల్లి నుండి పుట్టబోయే బిడ్డకు వస్తుందని తెలియజేశారు. అలాంటి వ్యాధులు రాకుండా ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.వ్యాధిగ్రస్తులు ఎ.ఆర్.టి మందులు వాడుతూ జీవించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ సి.సి ప్రాజెక్టు మేనేజర్ కె.బాలాజి, ఓ.ఆర్.డబ్ల్యు లు టి.శ్రావణి, సి.హెచ్ సుప్రజ,పి.ఇ లు టి.పావని, కె. మేరమ్మ,కె.ప్రసన్న,ఎ.లావణ్య ఎ.యన్.యమ్ జి.హరిత , యమ్.ఇ.ఎ సి.హెచ్.కవిత పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్లను పరిశీలించిన తాసిల్దార్



**విడవలూరు,ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్)** మండలంలోని ఎన్నికల పోలింగ్ బూత్లను బుధవారం తాసిల్దార్ సిహెచ్ శ్రీనివాసరావుపరిశీలించారు. జరగబోయే ఎన్నికల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్ బూత్లను ఉంచుకోవాలనిసంబంధిత అధికారులకు తెలియజేశారు. వావిళ్ళ, పెద్దపాలెం, ఊటుకూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులు తనిఖీ చేశారు. ఆయనతోపాటు వీఆర్వోలుభాస్కర్,కుమార్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై పత్రిక కార్యాలపై దాడులు చేయడం హేయకరమైనచర్య: కావ్య



**కావలి మేజర్ న్యూస్:** ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా రాప్తాడు లో నిర్వహించిన సిద్ధం సభలో అనంతపురం జిల్లా ఆంధ్ర జ్యోతి జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి చేసిన తీరు సంఘటనను మరియు కర్నూలు లో ఈనాడు కార్యాలయం పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దాడి చేయడం క్షమించరాని విషయమని నిజాన్ని నిర్భయంగా రాస్తే జర్నలిస్టులపై కార్యాలయం పై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని కావలి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రముఖ పారిశ్రామికవేత్త కావ్య కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ,నేతల అవినీతి అక్రమాలను గురించి రాస్తే జీర్ణించుకోలేక పోతున్నారని, పత్రికలపై దాడి అంటే ప్రజాస్వామ్యంపై దాడి చేయడమే అని రాజ్యాంగ విలువలను కాలరాస్తూ, స్వయం ప్రతిపత్తి కలిగిన మీడియా సంస్థలపై, పత్రిక విలేకరులపై, పనికొట్టుకొని రాష్ట్రంలో వైసిపి నేతలు చేస్తున్న దాడులు, వారిని ప్రోత్సహిస్తున్న వ్యక్తులను, తెర వెనుక ఉన్న శక్తులను, కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. మరల ఇటువంటివి పునరావతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## ప్రభుత్వం మద్యం షాపులు పనిచేస్తూ బెల్ట్ షాపులకి మద్యం అమ్మితే కఠిన చర్యలు: సెబ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ స్వామి హెచ్చరిక.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మణస్వామి తన కార్యాలయంలో బుధవారం కావలి పరిధిలోకి వచ్చు కావలి బోగోలు జలదంకి మండలాల ప్రభుత్వ మద్యం షాపులలో పనిచేస్తున్న ఎక్సైజ్ సిబ్బందిని పిలిపించి వారితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ, రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బెల్టు షాపులకు ఎవరైనా మద్యం అమ్మినా ,సరఫరా చేసిన అటువంటి వారిపై ప్రభుత్వం నిఘా ఉంచి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడ కూడా బెల్ట్ షాపులు ఉండకూడదని ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే ఎన్నికలు దగ్గర పడుతున్నాయని ,ఈ సమయంలో మద్యం విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెబ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై సెబ్ అధికారుల దాడులు మద్యం స్వాధీనం.

**కావలి మేజర్ న్యూస్:**కావలి రూరల్ మండలం ఆనేమడుగు గ్రామంలో మద్యం అమ్ముతున్నట్లు సమాచారం రాగా వెంటనే కావలి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో బుధవారం కావలి పరిధిలో జలదంకి బోగోలు మండలాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా ముసునూరు లో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న మౌలాలి వద్ద 48 మద్యం బాటిల్లు, ఆనిమడుగు గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహిస్తూ మద్యం అమ్ముతున్న ముక్కు సురేష్ అనే వ్యక్తిని అధికారులు పట్టుకొని అతని వద్ద ఉన్న 44 మద్యం బాటిల్ను మొత్తం 92 బాటిల్లు స్వాధీనం చేసుకున్నట్లు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు. అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ,కావలి ఎన్ఫోర్స్మెంట్ పరిధిలో ఉన్న కావలి ,జలదంకి, బోగోలు మండలాల్లో ఎక్కడైనా సరే బెల్ట్



షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని, అలాగే బెల్టు షాపులు నిర్వహిస్తున్నట్లు సమాచారం మాకు అందిస్తే ఆ సమాచారం ఇచ్చిన వ్యక్తుల్ని పేర్లు గోప్యంగా ఉంచుతామని దీనికి ప్రజలు కూడా సహకరించాలని ఆయన తెలిపారు. కొంతమంది వైసీపీ నాయకులు అరెస్టు చేయకుండా చాలా ప్రయత్నాలు జరిగాయని, ఈలోపల మీడియా మిత్రులు కు విషయం తెలియడంతో అక్కడ పరిస్థితి మారిపోయిందని సమాచారం.

## "మంత్రి కాకాణి పెంచలకోన పర్యటన"





**రాపూరు, మేజర్ న్యూస్** 'నెల్లూరు జిల్లా, రాపూరు మండలం, పెంచలకోన క్షేత్రంలో పెనుశిల నరసింహా స్వామిని తన సతీమణి కాకాణి విజితతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి కాకాణి మొదట ఫారెస్ట్ గెస్ట్ హౌస్ కు చేరుకున్న మంత్రి కాకాణి కి స్వాగతం పలికిన రాష్ట్ర విద్యాశాఖ కమ్యూనిటీ బోర్డ్ డెవలప్మెంట్ చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి , ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సాగర్, అటవీ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇతర శాఖలకు చెందిన అధికారులు, తదితరులు""ఆలయ మర్యాదలతో మంత్రి కి స్వాగతం పలికి, వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ అధికారులు, అర్చకులు""మంత్రి కాకాణి పెంచలకోన పర్యటన సందర్భంగా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసిన పోలీస్ అధికారులు"

## ఐదవ వార్డ్ లో వైసీపీ నాయకులు టిడిపిలో చేరికలు.



**కావలి మేజర్ న్యూస్ :**కావలి పట్టణంలో స్థానిక మున్సిపల్ 5వ వార్డులో పాతూరు వైసిపి చెందిన నాయకులు కాటా శ్రీనివాస్ రెడ్డి వైసీపీని వీడి బుధ బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కావ్య కృష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాను కప్పి ఆయన్ను తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఇది ఆరంభము మాత్రమే అని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ ఇదే విజయం సాధించాలని పార్టీలో చేరుతున్న, నా వెంట నడుస్తున్న, నాకు సహకరిస్తున్న, ప్రతి ఒక్కరికి ధన్యవాదములు అని తెలిపారు. ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని ఆయన తెలిపారు. అలాగే కార్యకర్తలు పార్టీని బలోపేతం చేసి గెలిపించేందుకు అన్ని విధాల సహకరించాలని, తెలుగుదేశం పార్టీ గెలుపుకు" సిద్ధం" అని తెలపాలని కోరారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్.





**కావలి మేజర్ న్యూస్:** పట్టణంలో స్థానిక రెడ్ క్రాస్ భవనంలో బుధవారం జన విజ్ఞానిక వేదిక ఆధ్వర్యంలో అధ్యక్షతన వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ జేవీవి గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్ ను పెంపొందించుటకు గత వారం రోజులుగా వ్యాసరచన, వకృత్వము, చిత్రలేఖనము, సందేశాత్మక పాటలు, నృత్యాలు, జరుగుచున్నవి. బుధవారం వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నామని తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శనలో జూనియర్ విభాగం నుండి 20 స్కూల్స్ సీనియర్ విభాగం నుండి 20 స్కూల్స్ మొత్తం 130 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బరామమ్మ ,కే. హరినారపురెడ్డి, ఖాదర్బాషా, రామ్మూర్తి,కల్లయ్య, జాన్ వివిధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.